**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 20.11.2018.**

# <u>చుట్టంచూపుగా వచ్చి ఇంటిలో దొంగతనానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్</u>

***అతని వద్ద నుండి రూ.6 లక్షలు విలువ చేసే 220 గ్రాముల బంగారం స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ మరియు లా & ఆర్డర్ డిసిపి జోన్-2 శ్రీ సి.హెచ్.వెంకటప్పల నాయుడు ఐపిఎస్ గార్ల పర్యవేక్షణలో దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు పగలు మరియు రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో నార్త్‌జోన్ ఏసిపి శ్రీమతి శ్రావణి మరియు ఏసిపి శ్రీ వర్మ గార్ల పర్యవేక్షణలో ది.20.11.2018న సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.కనకరావు గారికి వచ్చిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కలసి విజయవాడ, గవర్నర్‌పేట, రాజగోపాలాచారి వీధి, జైహింద్ కాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు పగటి సమయంలో తన బంధువుల ఇంటిలో దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.6 లక్షల విలువ చేసే 220 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా, మహబూబాబాద్, బతుకమ్మ బొమ్మ ప్రాంతానికి చెందిన చిట్యాల హర్షవర్ధన్ అలియాస్ సంజూ(20) అను అతను ప్రస్తుతం బి.ఎస్.సి యమ్.ఎల్.టి . రెండవ సంవత్సరం చదువుతున్నాడు. తన వరసకు పిన్నిగారైన సత్యన్నారాయణపురం, కేదారేశ్వరపేట, కుద్దూస్ నగర్‌లో నివాసం ఉంటున్న మద్దాల రజిత అను అమె ఇంటికి ది.16.11.2018న చుట్టంచూపుగా వచ్చిన నిందితుడు వారి ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు నగలను గమనించి దురుద్ధేశంతో వాటిని ఎలాగైన దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో అదే రోజు వారి ఇంటిలో ఎవరూ లేని సమయాన్ని ఆసరాగా తీసుకుని అనుమానం రాకుండా ఇంట్లో బీరువాలో పెట్టిన తాళాల సహాయంతో బీరువా లాకరు తెరచి అందులోని బంగారు ఆభరణాలను దొంగిలించడం జరిగింది.

జరిగిన దొంగతనంపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పై నిందితుడిని ది.20.11.2018న అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సుమారు రూ.6 లక్షల విలువ చేసే 220 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--